కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 27, అక్టోబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ





# బాబాయ్.. అబ్బాయ్!

## ఎన్నికల కదనరంగంలో దూసుకెళ్తున్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, హర్షరెడ్డి

- గడప గడపకు కాంగ్రెస్ పేరుతో ప్రజల్లోకి
- హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ముందుకు
- కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం..
- శీనన్నతోనే పాలేరు అభివృద్ధి అంటూ విస్తృత ప్రచారం
- ఓటింగ్‌కు ముందే ప్రత్యర్థుల గుండెల్లో వణుకు

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి

**అన్నకి తగ్గ తమ్ముడిగా** ఒక వైపు పొంగులేటి ప్రసాద్ రెడ్డి... తండ్రికి తగ్గ తనయుడిగా మరో వైపు పొంగులేటి హర్ష రెడ్డి సార్వత్రిక ఎన్నికల కదన రంగంలోకి దూసుకుపోతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాద్ రెడ్డి, తనయుడు హర్ష రెడ్డి గడప గడపకు కాంగ్రెస్ పేరిట పాలేరు నియోజక వర్గంలోని ప్రతీ గ్రామాన్ని సందర్శించి ప్రజల్లో నూతనోత్తేజాన్ని నింపుతున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న ప్రసాద్ రెడ్డి ప్రచారానికి హర్ష రెడ్డి ప్రచారం తోడు



అవ్వడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. కాంగ్రెస్ తోనే సంక్షేమం సాధ్యం.. శీనన్నతోనే పాలేరుకు అభివృద్ధని ప్రజల్లో బలంగా వారు తీసుకు వెళ్తున్నారు. హస్తానికి ఓటు వేయాలని ప్రజలను కోరుతూ మిగతా 2లో..



# రైతుబంధుపై కపట నాటకం

- ఆ పథకం దండగన్నది కాంగ్రెస్ పార్టీ..
- రైతుబంధు ఇవ్వకుండా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు
- తెలంగాణ రైతు గొంతు నొక్కుతున్న పార్టీ కాంగ్రెస్
- విలేకరుల సమావేశంలో తాతా మధుసూదన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రైతుబంధు పథకం దండగన్న కాంగ్రెస్ పార్టీ ఈ రోజు రైతు బంధు ఇవ్వొద్దు అని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం తెలంగాణ రైతుల గొంతు నొక్కే కార్యక్రమం చేపట్టారని మిగతా 2లో..

## ఖమ్మంలో భారీ మోసం

అధిక వడ్డీ ఆశ చూపి రూ.2 కోట్లు దోచేశారు

3



# రైతుబంధుపై కపట నాటకం

(మొదటిపేజీ తరువాయి..)

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే తాతా మధుసూదన్ అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ భవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఒకడేమో రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వొద్దు... 3 గంటల కరెంట్ చాలు అని, ఇంకొకడేమో వ్యవసాయం దండగ అంటున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతాంగం పై కాంగ్రెస్ నాయకుల ప్రేమ ఇలా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి వాళ్ళని నమ్మితే రైతులను నట్టే ముంచుతారని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు వ్యవసాయానికి పండుగ లా చేసేందుకు రైతు బంధు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు కరెంటు సరఫరా లేక.. పెట్టుబడికి సహాయం లేక చాలామంది వలసలు పోయే వారు అని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత చాలామంది వలసలు పోయినవారు గ్రామాలకు వచ్చి వ్యవసాయం చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్, గిట్టుబాటు ధర కల్పించి రైతులను రారాజు చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. రైతులకు బీమా లాంటి సౌకర్యాలు కల్పించి రైతులకు కేసీఆర్ అండగా నిలిచారన్నారు. ఈ ఎన్నికల్లో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ మాత్రం నాలుగున్నర కోట్ల ప్రజలకు అండగా ఉంటారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య గారు, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకట రమణ, జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య గారు, తాళ్లూరు జీవన్ గారు, దోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.



# బాబాయ్.. అబ్బాయ్!

(మొదటిపేజీ తరువాయి..)

స్పష్టమైన హామీని తీసుకుని ఓటింగ్ జరగక ముందే బీఆర్ఎస్ ఓటమిని డిసైడ్ చేస్తున్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి వస్తున్న ఆదరణను చూస్తున్న ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నా యి. బీఆర్ఎస్ పార్టీతో తొమ్మిదేళ్లుగా సాధ్యంకాని అభివృద్ధి.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే చేసి చూపిస్తుందనే భరోసాను ప్రజల్లో నింపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నేకల్ గ్రామంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి, తీర్థాల గ్రామంలో పొంగులేటి హర్ష రెడ్డి గురువారం నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ ప్రచారానికి విశేష స్పందన లభించింది. ప్రతీ గడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. భారీ మెజారిటీతో పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ కు రోజులు దగ్గర పడ్డాయి అని.... డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ద న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో హౌసింగ్ సొసైటీ సభ్యత్వం

ఖమ్మం, కెరటం న్యూస్

టీఎన్జీవో (భవన్ )యూనియన్ జిల్లా కార్యాలయం గురువారం ద న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో లిటీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్, అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆర్బీ ఉద్యోగులు సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా లిఅఫ్జల్ హసన్ మాట్లాడుతూ.. టీఎన్జీవో యూనియన్ ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చేవరకు అండగా ఉంటోందన్నారు. ఉద్యోగుల సమిష్టి కృషితోనే ఇండ్లస్థలాల సాధన సాధ్యమవుతుందని ఆశా భావం వ్యక్తం చేసినారు .టీఎన్జీఓ యూనియన్ జిల్లా శాఖ ఉద్యోగుల పక్షాన నిలబడి, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఉద్యోగులు అదే నమ్మకంతో ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వాలు పొందడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరు కొండ చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి భాగం పవన్, రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ,కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జన్ పాల్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,,వైరా యూనిట్ అధ్యక్షురాలు శివ స్వప్న, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్ధారామకృష్ణ ,జిల్లా బాధ్యులు వై.శ్రీనివాసరావు, పురుషోత్త%శీ%రెడ్డి,హాస్పిటల్ ఫోరమ్ అధ్యక్షులు ఫిరంగి శ్రీను ,సుధాకర్ ,నగేష్ ప్రకాష్ ,శ్వేత ,నరేష్ ,శ్రీనివాస్ పాల్గొన్నారు.













# ఖమ్మంలో భారీ మోసం

## అధిక వడ్డీ ఆశ చూపి రూ.2 కోట్లు దోచేశారు

ఖమ్మం క్రైం, కెరటం న్యూస్

"మా ట్రేడింగ్ కంపెనీలో రూపాయి పెట్టుబడి పెట్టండి.. అతి తక్కువ కాలంలోనే ఊహించని రీతిలో మీరు పెట్టిన రూపాయిని రెట్టింపు చేసి మీకిస్తాం." కేవలం ఈ ఒక్క మాయ మాటతో ఖమ్మం జిల్లాలో ఓ బోగస్ ట్రేడింగ్ కంపెనీ కోట్ల సొమ్మును జనం నుంచి దోచేసింది. "మౌనిక ట్రేడింగ్ కంపెనీ" పేరుతో 2022లో పుట్టుకొచ్చిన ఈ బోగస్ కంపెనీ ఖమ్మంలో ఆఫీస్ ఓపెన్ చేసి మరీ జనం నుంచి కోట్లల్లో సొమ్ము కాజేసింది. రెండేళ్లు తిరగకుండానే సొమ్ములన్నీ దిగమింగిన నిర్వాహకులు ప్లేట్ తిప్పేశారు. ఈ మేరకు కొందరు బాధితులు ఖమ్మంలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టి తమ గోడును విలేకర్ల ఎదుట వెళ్లబోసుకున్నారు. గోరంట్ల అభిరామ్, కంచుమర్తి సైదులు, కొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. 65 ఎకరాల విలువైన భూమిని చూపించి ఈ భూమి కంపెనీకి చెందినదేనని, దీన్ని డెవలప్ చేసి అమ్మిన తర్వాత మీ సొమ్ము మీకు తిరిగిచ్చేస్తామని చెప్పారన్నారు. "మీరు పెట్టే పెట్టుబడి కేవలం పది నెలల్లో రెట్టింపు చేసి మీ చేతికిస్తాం.." అనే ఒక్క నినాదానికి ఆశ పడి సంపాదించిన డబ్బు అంతా వాళ్ళ చేతిలో పోశామని వారు లబోదిబోమన్నారు. చిన్న, చిన్న వ్యాపారులు చేస్తూ తినీ, తినక కూడబెట్టిన డబ్బులు భవిష్యత్తులో పిల్లల అవసరాలకు ఉపయోగపడతాయని ఈ ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడి పెడితే నిలువునా ముంచేశారని పేర్కొన్నారు. నేలకొండపల్లికి చెందిన వాసం రాధాకృష్ణ, ఖానాపురానికి చెందిన నార్ల మౌనిక, నార్ల మల్సూర్ అనే వ్యక్తులు ఈ బడా మోసానికి పాల్పడ్డారని చెప్పారు.



తాము పెట్టిన పెట్టుబడికి పూచీకత్తుగా 65 ఎకరాల భూమిని చూపించారని చివరికి ఆరా తీస్తే ఆ భూమి వారిది కాదని తేలిందని వాపోయారు. దీంతో మేము మరింత ఆత్మరక్షణలో పడ్డామన్నారు. "మౌనిక ట్రేడింగ్" పేరుతో సొమ్మును బాంక్ ఖాతాలో వేసిన స్టేట్మెంట్లను కూడా వారు చూపించారు. సంవత్సరం న్నర నుంచి వాళ్ళ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకపోగా బెదిరింపులకు దిగుతున్నారని వాపోయారు. వడ్డీ లేకపోయినా అసలు డబ్బును తిరిగివ్వాలని కోరుతున్నామని పేర్కొన్నారు. కొద్ది నెలల కిందట పెద్ద మనుషుల సమక్షంలో రాసుకున్న స్టాంప్ కాగితాన్ని కూడా వారు ఖాతరు చేయట్లేదన్నారు.

**మీరైనా చావండి.. నేనైనా చేస్తా..:** "డబ్బులు అడిగితే మేమైనా చేస్తాం.. లేకపోతే మీరైనా చావండి." అంటూ బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. మా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ మమ్మల్ని ఎవరూ ఏం పీకలేరని దబాయిస్తున్నారని తెలిపారు. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తమ సోదరి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీకి రూ.15 లక్షలు అవసరమని, ఇవ్వాల్సిన డబ్బు తిరిగివ్వమని అడిగితే మీకు దిక్కున్న చోట చెప్పుకొమ్మని బెదిరిస్తున్నారని కంచుమర్తి సైదులు వాపోయారు. "నాకు అధికార పార్టీ అండ ఉంది.. ఎక్కడ ఎవరికి ఎంత ఇవ్వాలో అంత ఇచ్చేశా.. ఇక నన్ను పీకేవాడే లేదు.." అంటూ దబాయిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారంలో సంపాదించిన డబ్బులన్నీ ఈ కంపెనీలోనే పెట్టుబడిగా పెట్టామని ఇప్పుడు వారి దబాయింపుతో మాకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైందని బోరుమన్నారు. మేము మొత్తం రూ.62 లక్షల సొత్తు పెట్టుబడిగా పెట్టామని ఎవరితో చెప్పుకోవాలో అంతు చిక్కని దుస్థితిలో ఉన్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా మాలాగే చాలా మంది అమాయకులు మోసపోయారని రూ.2 కోట్లకు పైగా భారీ స్కామ్ జరిగిందని వెల్లడించారు. పోలీసులు జోక్యం చేసుకుని వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



## మూడోసారి సీఎంగా కేసీఆర్

# హ్యాట్రిక్ తథ్యం

- 4వ సారి ఎమ్మెల్యేగా సండ్ర గెలువును ఎవరూ ఆపలేరు
- సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలి
- కల్లూరు సోషల్ మీడియా సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

కల్లూరు నుండి వనం నాగయ్య, కెరటం న్యూస్



మూడోసారి సీఎం గా కేసీఆర్.... 4వ సారి ఎమ్మెల్యే గా సండ్ర వెంకట వీరయ్య గెలువును ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కల్లూరులో యువజన విభాగం, సోషల్ విభాగం ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, యువజన విభాగం జిల్లా చింనిప్పు క్రిష్ణ చైతన్యతో కలిసి ఎంపి నామ నాగేశ్వరావు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా నామ మట్లాడుతూ.. నేడు సోషల్ మిడియా విభాగం సమాజంలో ఒక భాగంగా మారిందన్నారు.సోషల్ మిడియా ద్వారా బీఆర్ఎస్ పార్టీ అందించే సంక్షేమ పథకాలను ప్రజలోకి బలంగా తీసుకు వెళ్ళాలన్నారు. రైతులకు ఇచ్చే రైతు బంధు ఆపేయమని అఖిల భారత కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదులు చేసి, లేఖలు రాశారని, మళ్లీ గల్లీకి వచ్చి మేమూ రైతు బంధు ఇస్తా మంటారని, వారి మోసపు మాటలను ప్రజలు గమనిస్తున్నా రని అన్నారు. సంక్రాంతి పండుగకు వచ్చే గంగిరెద్దుల వలే కొంత మంది హడావుడి చేస్తున్నారు..వారితో వచ్చేది లేదు. ఒరిగేది లేదన్నారు. కర్ణాటక రాష్టంలో ప్రజలు కరెంట్ లేక పడుతున్న కష్టాలు సోషల్ మిడియా ద్వారా తెలంగాణ ప్రజానీకానికి తెలిసేలా,మన సోషల్ మిడియా వారియర్స్ పనిచేయాలన్నారు. ఈ 30 రోజులు మనం పార్టీ కోసం పనిచేస్తే పార్టీ మనకోసం 5 సంవత్సరాలు పనిచేస్తుందని నామ పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనని ఆశీర్వదించి, గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్టంలో అందే ప్రతి సంక్షేమ పథకం గురించి అమెరికాలో ఉన్న మన తెలంగాణ బిడ్డలకు తెలిపి, బీఆర్ఎస్ కు ఓటు వేసే విధంగా పని చేయాలని నామ కోరారు.

**మూడో సారి కూడా కేసీఆరే సీఎం..:** వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం అయ్యేది కేసీఆరేనని నామ స్పష్టం చేశారు. నన్ను మీ ప్రతి గ్రూప్ లో యాడ్ చేయండి.. తెలంగాణ అభివృద్ధి లాగా సోషల్ మిడియాలో నూ దూసుకు పోదామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జెట్పీటీసీ కట్టా అజయ్ కుమార్, కల్లూరు మండల సోషల్ మీడియా ఇంచార్జి కిరణ్, చిత్తారు సింహాద్రి యాదవ్, యాతాకుల భాస్కర్, చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**వీరాస్వామి మృతికి ఎంపీ నామ నివాళి, సంతాపం..:** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వ్యక్తి గత సహాయకులు ( పి.ఏ ) జి. నాగరాజు తండ్రి గోపాలం వీరస్వామి ( మాజీ ఆర్మీ ) వారి స్వగ్రామం కల్లూరు లో పరమపదించారు .ఈ విషయం తెలియగానే ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం కల్లూరు వెళ్లి వీరాస్వామి గారి చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపి, ఘనంగా నివాలర్పిం చారు. కుటుంబ సభ్యులు నాగరాజు, ప్రవీణ్ తదితరులను పరామర్శించి, వారిని ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వీరాస్వామి గారి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థి%శీ%చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , పార్టీ నాయకులు యాతాకుల భాస్కర్, వోలోజు సుధాకరా చారి , నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ ,మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి గెలుపునకు గడపగడపకు

# మల్లు నందిని ప్రచారం

- పూలు చల్లుతూ గ్రామస్తులు డప్పులు వాయిస్తూ బ్రహ్మరథం..
- మల్లు నందిని ఆసక్తికర కామెంట్స్
- మీ ఓటు రాష్ట్రానికి దశ దిశ చూపిస్తుంది మధిర నియోజకవర్గం ప్రతిష్ట పెంచుతుంది
- అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్ష

మధిర, కెరటం న్యూస్

మధిర మండలం మల్లారం గ్రామంలో ఎస్సీ కాలనీ, బిసి కాలనీలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లికొంగర వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండే షన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క రాబోయే ఎన్నికల్లో మల్లు భట్టి విక్రమార్క



ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పలు



సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిలిస్తే పలికే నేత.. మీ శీనన్న

- ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటారు
- కాంగ్రెస్ యువనేత పొంగులేటి హర్షా రెడ్డి
- కూసుమంచి మండలంలో ముమ్మర పర్యటన
- ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు
- బైక్‌పై తిరుగుతూ, అందరినీ పలుకరిస్తూ ప్రచార బాట

కూసుమంచి నుంచి వనం నాగయ్య, కెరటం న్యూస్

ఏ సమస్య ఎదురైనా, ఏ ఇబ్బంది వచ్చినా శీనన్నా అని పిలిస్తే వెంటనే పలికే నేత మీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని..తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తనయుడు, కాంగ్రెస్ యువనేత పొంగులేటి హర్షా రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించారు.



ఉదయాన్నే ఇక్కడికి చేరుకొని స్థానిక శివాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు భారీగా హాజరై ఘన స్వాగతం పలికారు. అనంతరం ఓ దశ దిన ఖర్మకు హాజరై చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆ తర్వాత బైక్ ర్యాలీగా బయలుదేరి.. శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అందరినీ పలకరిస్తూ, కరచాలనాలు చేస్తూ.. ఆత్మీయంగా కలిసిపోయారు. ఈ సందర్భంగా పొంగులేటి హర్షారెడ్డి మాట్లాడుతూ.. పొంగులేటి శీనన్న జనం మనిషని, నిత్యం ప్రజాసేవలోనే తపిస్తారని తెలిపారు.



## ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంకి నిత్య అన్నదానం రూ.లక్ష రూపాయలు అందజేసిన దాత



కెరటం న్యూస్-అక్టోబర్ 26 దుమ్ముగూడెం:

మండల పరిధి నర్సాపురంలో వేంచేసిన ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నారునాచలం లో నిత్యాన్న ప్రసాద కార్యక్రమానికి సారపాక వాస్తువులు శ్రీ జలగం చంద్రశేఖర్ గారు కళ్యాణి దంపతుల కుటుంబం వారు తల్లి జయప్రద చంద్రశేఖర్ తండ్రి కీర్తిశేషులు జలగం మధుసూదన్ రావు జ్ఞాపకార్థంగా నిత్య అన్నదానం జరిగే విధంగా నిత్యాన్న ప్రసాద దాతగా లక్ష రూపాయలను గురువారం ఆలయ నిర్వహకులకు అందజేసారు వీరి పేరు మీద ప్రతిరోజు 14 సంవత్సరాలు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపకులు శివ నాగ స్వామి తెలియజేశారు ఉత్తర ద్వారా నిర్మాణానికి ఒక అజ్ఞాత భక్తుల కుటుంబం లక్ష రూపాయలు అందజేసినట్లు ఆల వ్యవస్థాపకులు శివ నాగ స్వామి తెలియజేశారు

## పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య

కెరటం న్యూస్ అక్టోబర్ 26 దుమ్ముగూడెం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం బోజ్జిగొప్ప గ్రామంకి చెందిన



యువకుడు పొలమంచి కొండరాజు( 27 ) పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు కుటుంబ కలహాల కారణంగా మంగళవారం సాయంత్రం కొండరాజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబీకులు చికిత్స నిమిత్తం భద్రాచలంలో ఓ ప్రైవేటు హాస్పటల్ చేర్పించి వైద్యం అందిస్తూ ఉండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు మృతుడు కొండరాజుకి గత రెండు సంవత్సరాలక్రితమే వివాహం అయ్యింది కొండరాజు ఆత్మహత్యతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. భార్య శైలజ తల్లి కామమ్మ బోరున విలపించగా బంధుఉలు కన్నీరు మున్నీరు అయ్యారు ఈ ఆత్మహత్యపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ దుర్గా దేవి ఊరేగింపు ఉత్సవ మహోత్సవం

బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:

మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మలగన్న అమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ, కోరిన కోకిల తీర్చే వరాల తల్లి శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని ఈ నెల 28 వ తారీకు శనివారం సాయంత్రం 6 గంటల నుండి కళ్ళు మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. ఊరేగింపులో కళ్ళు మిరిమిట్లు గొలుపే విద్యుత్ కాంతుల నడుమ, పచ్చిపూల అలంకరణతో, గిరిజన మహిళల నృత్యాలు,మ్యాజిక్ మస్తాన్ మాయాజాలం,మహిళ కోలాటం నృత్యాలు, కాంతారా మూవీ దైవ వేషధారణ నృత్యం, డూబ్ హీరోస్, హీరోయిన్స్ డైలాగ్స్ , బ్రేక్ డాన్స్, హిజ్రాల చే కళా ప్రదర్శన,12 అడుగుల మనుషులతో సరదా డాన్స్,పుట్ట గొడుగుల కళాకాంతులతో అమ్మవారికి అలంకరణ, సౌండ్లతో దద్దరిల్లే టపాసుల కలర్ ఫుల్ జువ్వలు,సౌండ్ సిస్టంతో యువతి, యువకుల హుషారైన బ్రేక్ డాన్సులు,అక్టోబర్ 28వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటల నుండి దుర్గామాత దేవి అమ్మవారి ఊరేగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతునున్నాయి.



## గ్రామపంచాయతీని సందర్శించిన డిపిఓ లక్ష్మీ రమాకాంత్

కెరటం న్యూస్ అక్టోబర్ 26 దుమ్ముగూడెం:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ గురువారం దుమ్ముగూడెం మండలం లో పర్యటించి పలు గ్రామపంచాయతీలను సందర్శించారు ఈ సందర్భంగా తూరుబాక ములకపాడు మహాదేవపురం ఆర్లగూడెం లచ్చి గూడెం మారాయి గూడెం గ్రామపంచాయతీల ను సందర్శించిన ఆయన ఆయా గ్రామపంచాయతీలలో డంపింగ్ యార్డ్ నిర్వహణ పనితీరును పరిశీలించిన ఆయన తడి చెత్త పొడి చెత్త సానిటేషన్ నిర్వహణ రోజువారి సక్రమంగా నిర్వహించేందుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా మారాయిగూడెం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో ముత్యాలరావు గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం సిఎస్ఐ పాఠశాలకు బ్లాక్ బోర్డ్ వితరణ

కెరటం న్యూస్ అక్టోబర్ 26 దుమ్ముగూడెం:

మండల పరిధి. దుమ్ముగూడెం సి ఎస్ ఐ పాఠశాలకు దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు సబ్జెక్టు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కొమరం, సరోజిని, శ్రీనివాసరావు దంపతులు రూ " 3000/ విలువ చేసే రెండు బ్లాక్ బోర్డ్ లను వితరణగా సిఎస్ఐ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసు రత్నం కి అందచేశారు బ్లాక్ బోర్డులు వితరణగా అందజేసిన దాతలకు. దుమ్ముగూడెం గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో దుమ్ముగూడెం గ్రామస్థులు షేక్, హుస్సేన్ అహ్మద్, మంగ రాజు, యేసు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి తుమ్మలకు
# 25వ డివిజన్‌లో ఆత్మీయ స్వాగతం





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని 25 డివిజన్లో మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు గారికి ఆత్మీయ సమ్మేళన నిర్వహించామని తెలియపరుచుతున్నాము ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పువ్వల్ల దుర్గాప్రసాద్ గారు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్, రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహా రావు మాట్లాడుతూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారని తెలుపుతూ. 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభలో మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను తెలియపరుస్తూ దసరా పండుగ కానుకగా ఆడపిల్ల వివాహం చేసుకుంటే నదులతో పాటు తులం బంగారం ఇస్తామని అదేవిధంగా ప్రతి మహిళకు నెలకు 2500 మరియు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇచ్చే పథకాలను వివరించారు చేతి గుర్తుకు ఓటు వేసి తన ఎమ్మెల్యే గెలిపిస్తే పేద ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లూరు సోమనాదం బచ్చు మధు డిజైన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి పూర్ణ సెక్రెటరీ రాధాకృష్ణ ఎస్ కే కాజా మహమ్మద్ జానీ బండారి శ్రీనివాసరావు ఆర్.కృష్ణ ఎం.నాగభూషణం, గార్ల వెంకన్న మహిళలు గోనె రమాదేవి, మల్సూర్ బి, షరీఫా అద్దంకి రమాదేవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి



ప్రజలు కాంగ్రెస్ రావాలి, కాంగ్రెస్ కావాలని కోరుతున్నారని కాంగ్రెస్ నేతలు పొంగులేటి ప్రసాదరెడ్డి, మద్దినేని బేబి స్వర్ణ కుమారి అన్నారు. కూసుమంచిలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గడప గడపకు కాంగ్రెస్ లో ఎన్నో ప్రధాన సమస్యలు మా దృష్టికి వచ్చాయని అన్నారు. ప్రధానంగా ఇళ్ళ సమస్య, రేషన్ కార్డు సమస్య, పెన్షన్ సమస్య ఇలా ఎన్నో రకాల సమస్యలను గుర్తించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేసే ఆరు గ్యారెంటీల ద్వారా ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడేది లేదన్నారు. భయభ్రాంతులకు గురి చేసే అధికార పార్టీ నాయకులను తిరగబడి తరిమి కొట్టేందుకు మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని అన్నారు. డబ్బు రాజకీయాలు చేస్తుంది బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కాదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది తో పాటు తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు గెలిచి అధికారంలోకి వస్తామని అన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని అన్నారు. తొమ్మిదేళ్లలో అభివృద్ధి చేయలేని మీకు ఈ సారి అధికారం ఎలా వస్తుందని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని ప్రజలు డిసైడ్ అయ్యారని అన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు పన్నినా హస్తం పార్టీ గెలుపును ఆపలేరన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సర్పంచ్ లు చెన్నా మోహన్, గుగ్గిళ్ళ మోహన్, నెల్లూరి ఖాదర్ బాబు, సూర్యనారాయణ రెడ్డి, పందిరి పద్మసత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య, మాజీ నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సెట్రామ్ నాయక్, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, దామోదర్ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెండ్ర అంజయ్య, సుధాకర్ రెడ్డి, రమేష్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



# హారతులు.. టపాసుల మోతలు

- తీర్థాలలో పొంగులేటి హర్షరెడ్డికి ఘన స్వాగతం
- స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు
- గడపగడపకు కాంగ్రెస్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం

ఖమ్మం రూరల్ నుండి వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనయుడు, కాంగ్రెస్ యువనేత పొంగులేటి హర్షరెడ్డి గురువారం తీర్థాలకు వెళ్లగా స్థానికులు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. టపాసుల మోతలతో ఊరిలోకి తోడుకొని వెళ్లారు. మహిళలు హారతులు పట్టి.. జై పొంగులేటి.. జై కాంగ్రెస్ అంటూ నినదించారు. తొలుత స్థానిక ప్రసిద్ధ శ్రీ సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పొంగులేటి హర్షారెడ్డి.. ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. స్థానికులు పలు సమస్యలు వివరించారు. ప్రభుత్వ పథకాలు ఏమీ దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి హర్ష రెడ్డి మాట్లాడుతూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పొంగులేటి శ్రీనన్న ప్రజలందరినీ ఆదుకుంటారని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వివరించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి, శీనన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తీర్థాల మాజీ సర్పంచ్ బోడ వెంకన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, తీర్థాల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్, నాయకులు బోడ వెంకన్న, సోము వెంకటరెడ్డి, అశోక్ నాయక్, లింగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రైతుబంధు నిధులు నిలిపివేయాలని
# ఈసీకి లేఖ రాయడం ఆక్షేపనీయం

- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి కమల్ రాజ్
- లేఖకు నిరసనగా టిఆర్ఎస్ శ్రేణుల కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయంగా అందజేస్తున్న రైతుబంధు పథకం నిధులు రెండో పంట నిధులు నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల కమిషన్కు లేక రాయడం ఆక్షేపనీయమని బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ అన్నారు ముదిగొండలో గురువారం సాయంత్రం సర్పంచ్ మందరపు లక్ష్మి వెంకన్న గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో ప్రకటించిన పథకాలు సైతం ఎన్నికలను సాకుగా చూపి నిలిపివేయమని కాంగ్రెస్ కుట్ర పన్ను తుందని ఇది సరైన చర్య కాదని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగు గుణపాఠం చెప్తారన్నారు వెంటనే ఈసీకి రాసిన లేఖను విరమింప చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అనేక పథకాలు కొనసాగింపుగా ప్రజలందరకూ ఉండాలన్నారు ఈ పథకాల విషయంలో ఎవరు మోకాలు అడ్డినా ప్రజలు వారి నడ్డి విరగగొడతారన్నారు తొలుత ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టి బొమ్మ ను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేసి నిరసన తెలియజేశారు ఈ విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి కార్యదర్శి గడ్డం వెంకటి ఎంపీపీ సామినేని హరిప్రసాద్ రైతు సమన్వయ సమితి కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్ నాయకులు పసుపులేటి వెంకట్ బంకా మల్లయ్య మీగడ శ్రీనివాస్ యాదవ్ మందరపు ఎర్ర ఎంకన్న తోట ధర్మారావు పచ్చ సీతారామయ్య నీరుకొండ సతీష్ వీరనారాయణ మల్లెపల్లి శంకర్ నాగబాబు సర్పంచ్ కోటి అనంత రాములు నాయకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఉద్యోగావకాశాలు

- పాలేరు ఎమ్మెల్యే చేసిందేమీ లేదు..ఇళ్ళు రాలేదు
- తీర్థాల సభలో పొంగులేటి హర్ష రెడ్డి

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి: వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, పాలేరు నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ యువనేత పొంగులేటి హర్ష రెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ లో భాగంగా తీర్థాల గ్రామంలో ముమ్మరంగా పర్యటించారు. అనంతరం ప్రధాన సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి నిరుద్యోగుల్లో నైపుణ్యం పెంపొందించి, అనేక ప్రఖ్యాత కంపెనీలో ఉద్యోగాలు పొందేలా చూస్తామన్నారు. ఏ ఊరు వెళ్లినా అనేక సమస్యలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే పాలనను, అభివృద్ధిని మరిచారని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రాలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించినవే ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు. సోనియమ్మ, రాహుల్ గాంధీ నాయకత్వంలో మీ పొంగులేటి శీనన్న ప్రజా సంక్షేమ పాలన అందిస్తారని అభయమిచ్చారు.

